# "గురు – మిత్రుడు" శర్మగారు

– డా॥ చాట్ల శ్రీరాములు

నాగభూషణశర్మగారు నాకు గురువు. ఆయన దగ్గర చదువుకున్నారా అని మీరు అడగవచ్చు. నిజమే! ఏ యూనివర్సిటీలోను ఆయన దగ్గర చదువుకోలేదు. కాని అనునిత్యం చదువుకుంటూనే వున్నాను. రాత్రిళ్లు చదువుతుంటే నాకు అనుమానం వస్తే పొద్దున్నే ఆయనకు ఫోన్ చేసేవాడిని. నా అనుమానం నివృత్తి చేసుకోవడమే చూశానుగాని early morning 6 O' clock కి ఆయన లేచాడా లేదా అనే గుర్తింపుకూడా ఉండేదికాదు. ఆయన ఓపిగ్గా నా ప్రశ్న విని ఓ నవ్వు నవ్వి (ఇంతేనా అన్నట్లు) నా ప్రశ్నకి అరటిపండు వొలిచి చేతిలో పెట్టినట్లు సమాధానం చెప్పేవారు. ఇలా ఎన్నినాళ్లో! కనీసం thousand times! అంతటి అవగాహన ఉన్నవారు. Greek drama నుంచి యిటీవలి trends వరకు, భాసుడి దగ్గరనుంచి, సంస్కృత నాటకం నుంచి, మన folk theatre నుంచి, ఆధునిక భారతీయ నాటకాల వరకు ఏదైనా ఆయనకు కరతలామలకం. He is such a genius and to claim as my Guru is an honour!

మరో విషయానికి కూడా శర్మగారు నాకు గురువు. నేను 1960లలో M.A. English చేద్దామని అనుకొని నా ultimate guide శర్మగారిని సంప్రదించాను. ఆయన go ahead అని, syllabus ఏమిటి అన్నారు. అప్పటికప్పుడే caraline period లో యీ పుస్తకాలు, Elizabethan period లో యీ పుస్తకాలు, 18th century లో యీ పుస్తకాలు అంటూ లిస్ట్ యిచ్చారు. అటువంటి ఆయన దగ్గర రెండేళ్లు M.A. పాఠాలు వినలేదే అని నాకు బెంగగా వుంది అని ఆయనతో అంటే – ఒక నవ్వుపారేసి – నిజంగా క్లాస్‌లో కూర్చుంటే మీరలా అనకపోదురు – అన్నారు. He is a great scholar, a friend, philosopher and guide. అది అనుభవించాల్సిందే, I cannot explain in words. Thank you, Sarmaji.

ఇది ఒక కోణం. ఇక నాకు మిత్రుడన్నాను కదూ! 1983లో డిపార్ట్‌మెంట్ పెట్టాక నన్ను తనతో పనిచేయమని ఆహ్వానించారు శర్మగారు. అన్నీ ఇబ్బందులే! వాటినుంచి బయటపడి 1983 చివరలో ఉస్మానియాలో జాయిన్ అయ్యాను. అప్పటివరకు నాకు ఆయన పెద్ద స్కాలర్‌గా, విదేశాలలో చదువుకొని, తిరిగివచ్చి యిక్కడ డిపార్ట్‌మెంట్ పెట్టినవాడిగాను, అడపాదడపా exchange of pleasantries, సలహాలడగడం వరకే వారి మిత్రులైన మా పరిచయం - it went leap and bounds after I have joined the Department. అంతటి కార్యదక్షుడు ఉండడం చాలా అరుదు. ఒక ఆరునెలలు మా syllabus framing లో గడిచింది. మా సరస్వతమ్మగారు మాకు వేడివేడి కాఫీలు, పునుగులు అందించడం – మేం syllabus assignment కోసం కుస్తీలు పట్టడం. L-43, తార్నాకలో! Those were wonderful days. పాఠాలు చెప్పడం కొంచెం తెలుసుగాని, పిల్లలకు యింత systematic గా పాఠాలు చెప్పే క్రమం, chronological arrangement, selection of the authors, etc. ఎంత నేర్పుతో చేసేవారో! అందుకే తరువాత రోజుల్లో UGC Theatre Art కు at various levels syllabus frame చేయడానికి ఒక కమిటీని వేసి దానికి ఆయనని చైర్మన్ చేసింది! అందులో హేమాహేమీలు మెంబర్లు! అందుకోసం ఆ రోజుల్లో యీ కమిటీల కార్యాలయం శాంతినికేతన్ ఎన్నిసార్లు వెళ్లారో! అదంతా ఆయన డ్యూటీలాగానే చేసేవారు.


శర్మగారంటే డిసిప్లిన్‌కి మారుపేరు. ఎవ్వరి విషయంలోనైనా అంతే. మాకు చిరకాల మిత్రుడు. డిపార్ట్‌మెంట్‌లో ఈడిపస్ వేషంలో జనాన్ని అదరగొట్టిన నటుడు విద్యాసాగర్. పరీక్షలముందు అతనికి సినిమా ఛాన్స్ వచ్చింది. ఎట్లా అని సందిగ్ధంలో పడ్డాడు. మాస్టారును కలవమన్నాను. "సారీ రా సాగర్! నువ్వు పరీక్షలకు కూర్చోకపోతే నేనేం చేయగలను? Better luck next time" అన్నారాయన. "Yes, daddy" అన్నాడు విద్యాసాగర్.

ఇలా చెప్పుకుంటూ పోతే మా పాతికేళ్ల జీవితంలో ప్రతిరోజునూ జ్ఞాపకం తెచ్చుకోవాలి. మాకు అభిప్రాయ భేదాలు రాలేదనికాదు, సవాలక్ష. రాత్రిపూట 9 గం॥ ఇంటికి పోతూ "ఏమిటీయన మంకుపట్టు" అని తిట్టుకుంటూ పోయేవాడిని. పొద్దున్నే ఏదో అవసరంకొద్దీ నేనే ఫోన్ చేసేవాడిని. నవ్వుతూ ఏమీ జరగనట్లు మాట్లాడేవాడు. అటువంటి మంచి మిత్రుడు. My sweet friend. Thank you Sarmaji.

ఒక్క విషయం చెప్పి ముగిస్తాను. ఆయన చాలా professional work "నాటకశిల్పం". అది మాకు నిత్య రెఫరెన్స్ గైడ్. మా యింటికి వస్తున్నానని చెప్పి, వచ్చి, ఆ పుస్తకం నాకు అంకితం యిస్తానన్నాడు. I was wonderstuck. "Why me?" అన్నాను. Because I considered you as a serious student of theater" అన్నాడు. What a compliment! I cherish those words even today.

ఇటువంటి సన్మానాలు ఆయనకు యింకా యింకా జరగాలి! ఆయన ఇవేమీ ఆశించడు. God-given duty గా చేసుకుపోతాడు. ఆయన, సరస్వతిగారు మాకు రోల్‌మోడల్స్. ఈ సందర్భంలో ఆయనకు కంగ్రాచ్యులేషన్స్. సరస్వతిగారికి థాంక్స్.

*(జూన్ 25, 2011 నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన శర్మగారి అమృతోత్సవ సభలో శర్మగారిని పరిచయం చేశారు డా॥ చాట్ల శ్రీరాములు. ఆ ఆహ్వాన ప్రసంగంలోని ఒక భాగం)*



ఆత్రేయ పురస్కారం అందుకుంటూ.....(2007), చిత్రంలో ప్రొ॥ వకుళాభరణం రామకృష్ణ, సినారె, చాట్ల శ్రీరాములు